మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తనతో మెలగాలి

● మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు

మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 2 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తనతో మెలిగి గాంధీ చూపిన మార్గంలో నడవాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు పిలుపునిచ్చారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆదివారం మహబూబ్‌నగర్‌లోని జిల్లా జైలులో నిర్వహించిన ఖైదీల సంక్షేమ దినోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జైలు జీవితాన్ని అనుభవించడం ఒక పాటంగా నేర్చుకుని సత్ప్రవర్తనతో జైలు నుండి బయటకు వెళ్లేందుకు కృషి చేయాలని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా జైలులో సామర్థ్యానికి మించి ఖైదీలు, అండర్ ట్రయల్ ఖైదీలు ఉండడం చాలా బాధాకరమని, వీరికి తగిన వసతి, సౌకర్యాలను కల్పించేందుకు జిల్లా యంత్రాంగం తరపున తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు. జిల్లా జడ్జితోపాటు, ఎస్పీ తాను నిరంతరం అండర్ ట్రయల్స్ సంఖ్య పెరగకుండా కేసులు ఎలా తగ్గించాలో ప్రయత్నిస్తున్నామని, పోలీస్ తరపున చార్జిషీట్ ఫైల్ చేయడం, తదితర అంశాలపై చర్చిస్తున్నట్లు తెలిపారు. జిల్లా జైలులో దాతల సహకారంతో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినప్పటికిని జిల్లా యంత్రాంగం తరపున కూడా సహకారం అందిస్తామని అన్నారు. ప్రతి సంవత్సరం నిర్వహించే గాంధీ జయంతి వేడుకల సందర్భంగా కొంతమంది ఖైదీలైనా వారి సత్ప్రవర్తనతో జైలు నుండి బయటకు వెళ్లేందుకు కృషి చేయాలని అన్నారు. దివిటిపల్లి వద్ద 43 ఎకరాలలో అధునాతన జైలును నిర్మించేందుకు ప్రభుత్వం, ప్రత్యేకించి రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ చర్యలు తీసుకుంటున్నారని, పక్కనే ప్రభుత్వ మెడికల్ కాలేజ్, దివిటిపల్లి డబుల్ బెడ్‌రూం ఇండ్లతో ఆ ప్రాంతం ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుందని, ఆధునిక జైలు నిర్మాణం తర్వాత అవసరమైన సౌకర్యాలకు సహకారం అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన ఖైదీలకు బహుమతులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మొదటి అదనపు జడ్జి శ్రీనివాసులు, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి సంధ్యారాణి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్‌పవర్, అదనపు ఎస్పీరాములు, జిల్లాజైలు సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లా పరిషత్ మైదానంలో ఘనంగా సద్దుల బతుకమ్మ ఉత్సవాలు

- సద్దుల బతుకమ్మ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు కానున్న రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి

మహబూబ్‌నగర్‌బ్యూరో,అక్టోబరు 2 ప్రభాతవార్త: బతుకమ్మ ముగింపు వేడుకలలో భాగంగా ఈనెల 3న జిల్లా పరిషత్ మైదానంలో పెద్ద ఎత్తున సద్దుల బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఆదేశించారు. ఇందులో భాగంగా గ్రామస్థాయి నుండి మొదలుకొని జిల్లా కేంద్రం వరకు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. సదుద్ల బతుకమ్మ ఉత్సవాలపై ఆదివారం ఆయన జిల్లా అధికారులతో విడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు. బతుకమ్మ ఉత్సవాలకు రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ వారి సతీమణి ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారని, జిల్లా అధికారులందరూ వారి వారి కుటుంబాలతో సహా హాజరు కావాలని తెలిపారు. ప్రతి మండలం నుండి కనీసం ఒకపెద్ద బతుకమ్మతో ఒక బృందం హాజరు కావాలని చెప్పారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా నిర్వహించే ఉత్తమ బహుమతులకు నగదు బహుమతులను ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పట్టణంలోని 50 వార్డుల నుండి ఒక్కో వార్డు నుండి మెప్మా మహిళలు బతుకమ్మలను తీసుకురావాలని, స్వయం సహాయక మహిళా సంఘాలు, జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు మహిళా సంఘాలు వారి వారి బతుకమ్మలతో హాజరు కావాలని ఆదేశించారు. ప్రతి కేటగిరిలో ప్రత్యేకంగా నగదు

విడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

బహుమతులను అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉత్తమ బహుమతులలో భాగంగా మొదటి బహుమతి కింద రూ. 5 వేలు, రెండవ బహుమతి రూ. 3 వేలు, మూడవ బహుమతి రూ. 2 వేలతో పాటు 2 కన్సోలేషన్ బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా రాష్ట్రస్థాయి నుండి వచ్చే కళాబృందాల ప్రదర్శన కూడా ఉంటుందని ఇందుకు తగిన ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో స్వాగత గీత కార్యక్రమాలు నిర్వహించాలని డీఈఓను ఆదేశించారు. సోమవారం సాయంత్రం 5గం.లకు సద్దుల బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభమవుతాయని, ఈ సంవత్సరం ప్రత్యేకించి లేజర్ బాణాసంచా పేల్చేఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అంతేకాక మామూలు బాణాసంచా కూడా ఉంటుందని, గతంలో కనివిని ఎరుగని రీతిలో నభూతో నభవిష్యత్ అనే రీతిలో బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించేందుకు అధికారులు తగిన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బతుకమ్మలాడేందుకు మహిళలకు ప్రత్యేకంగాముగ్గులతో సర్కిల్‌వేయాలని, తాగు నీరు, ఇతర ఏర్పాట్లు చేయాలని, జిల్లా పరిషత్ వేదిక ను అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలని, పట్టణంలో అందరూ తిలకించే విధంగా ఎల్‌ఈడీ ఏర్పాటు చేయా లని చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు, జిల్లా పరిషత్ మైదానంలో ఉన్న చెట ను విద్యుత్ దీపాలతో అలంక రించాలని తెలిపారు. బతుకమ్మ ఉత్సవాలో అంగన్‌వాడీలు, ఆయాలు,ఎఎన్ఎంలు, అదే విధంగా మెపా మ్మ మహిళలు, స్వయం సహాయక బృందాలు, మహి ళలు, ఆయా కార్యాల యాల ఉద్యోగులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలని ఆయన కోరారు. బతుకమ్మల నిమజ్జనానికి కెసిఆర్ ఎకో అర్బన్ పార్కు ముందు న్న చెరువులో అలాగే స్టేడియం గ్రౌండ్‌లోని స్విమ్మింగ్‌పూల్‌లో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, జిల్లా అధికారులు ఈ విడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

పుట్టగొడుగుల్లా ఊరూరా బెల్టుషాపులు

◆ అధికరేట్లకు విక్రయిస్తున్న వ్యాపారులు
◆ పట్టించుకోని అధికారులు.. ఆందోళనలో మద్యం ప్రియులు

భూత్పూర్,అక్టోబర్2,ప్రభాతవార్త: భూత్పూర్ పట్టణ, రూరల్ ప్రాంతాలలో మద్యం బెల్టుషాపులు రోజురోజుకు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తాయి.మద్యం లేకుంటే ఉండలేని మద్యం ప్రియుల బలహీనతలను అదునుగా తీసుకుంటూ మారుమూల బెల్టుషాపుల నిర్వహకులు ఎమ్మార్పీ రేట్లకు అదనంగా రూ.పది నుంచి పాతిక వరకు ముక్కుపిండి వసూలు చేస్తూ తమ వ్యాపారాలను మూడు పువ్వులు ఆరు కాయలుగా చేసుకుంటున్నట్లు సమాచారం.ఇదివరకు మద్యం దుకాణాల యజమానులు రూ.5వరకు ఎమ్మార్పీ రేట్లకు అదనంగా వడ్డించి రిటేలర్లకు విక్రయించేవారు. ప్రస్తుతం ప్రతి గ్రామంలో బెల్టుషాపులు అధికం కావడంతో తమ కెందుకొచ్చినగొడవని రిటేల్‌గా కాకుండా హోల్‌సేల్‌గా మద్యాన్ని అధిక మొత్తంలో బెల్టుషాపులకు విక్రయించి చేతులు దులిపేసుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇంత జరుగుతున్న ఎక్సైజ్‌శాఖ అధికారులు,సిబ్బంధి తమకేమి పట్టనట్టుగా వ్యవహరిస్తు నెలనెలా వచ్చే మామూళ్లతో సరిపెట్టుకుంటున్నారన్న ఆరోపణలు స్థానికులు,మద్యం ప్రియుల నుంచి బాహాటంగా వినవస్తున్నాయి.అసలే దసరా, శరన్నవరాత్రి,బతుకమ్మ ఉత్సవాలతో పాటు దీపావళి పండుగలు గ్రామాల్లో ఈ పండుగలకు మద్యం విక్రయాలు జోరుగా జరగుతుంటాయి.పట్టణంతో పాటు పలు గ్రామాల్లో బెల్టుషాపుల్లేని కిరాణ కొట్లు ఉంటుండడం నమ్మలేని నిజం.ప్రతి గ్రామంలో అరడజన్‌కు పైగా బెల్టుషాపులున్నట్లు విశ్వసనీయ సమాచారం.కిరాణకొట్లలో బాహాటంగా విక్రయించడమే కాకుండా సిట్టంగ్‌ల ద్వారా తమ గిరాకీని పెంచుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం.ఉదయం పది గంటల కంటే ముందుగానే మద్యం ప్రియులు మద్యం దుకాణాల ముందు నిలుచుండడం కన్పిస్తోంది.మద్యం దుకాణాలు తెరుచుకోనిసమయాల్లో బెల్టుషాపుల్లో అధికధరలకు మద్యం విక్రయిస్తు బెల్టుషాపుల నిర్వహకులు తమ జేబు లకు చిల్లులు పెడుతున్నారని మద్యం ప్రియులు ఆరోపి స్తున్నారు. మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తూ తమకు నష్టాల్ని కలుగజేస్తున్న బెల్టుషాపులను కట్టడిచేసే నాథుడే కరవయ్యాడని, సం బంధిత ఎక్సైజ్ అధికారులు మద్యం దుకాణాలు, బెల్టుషాపుల పట్ల గట్టి నిఘా పెట్టి అధిక ధరలను అరికట్టాలని స్థానికులతో పాటు మద్యం వినియోగదారులు కోరుతున్నారు.పండుగలొస్తే మద్యం సీసాలకు రెక్కలొచ్చి రూ.ఐదు అదనంగా వసూలు చేసి కొంత మంది రిటేలర్లు బెల్టుషాపులకు వడ్డిస్తున్నట్లు తెలుస్తోంది.సంబంధిత ఎక్సైజ్‌శాఖ మేల్కొని అధిక ధరలకు విక్రయించే వారిపై కఠినచర్యలు తీసుకోవాలని మద్యం వినియోగదారులు,స్థానికులు కోరుతున్నారు.

(ఫైల్)

ఘనంగా మహాత్మాగాంధీ జయంతి

మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 2 ప్రభాతవార్త: సత్యం, అహింసా మార్గాల ద్వారా శాంతియుతంగా భారతదేశానికి స్వాతంత్రాన్ని తీసుకువచ్చిన పూజ్య బాపూజీ మహాత్మాగాంధి ప్రపం చానికే ఆదర్శప్రాయుడని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. మహాత్మాగాంధి జయంతిని పురస్కరించుకుని ఆదివారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్ వద్ద ఉన్న మహాత్మా గాంధి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతేకాక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాను నమ్మిన అహింస సిద్దాంతం ద్వారా బ్రిటిష్ వారి నుండి దేశానికి స్వాతంత్రాన్ని తీసుకువచ్చారని, గాంధీ చూపిన మార్గం ఒక్క భారతదేశానికే కాక ప్రపంచ దేశాలకు నేడు మార్గదర్శకమైందని, సత్యం,అహింస,శాంతి మార్గాలద్వారా దేనినైనా సాధించవచ్చని గాంధీజీ నిరూపించారని అన్నారు. నేటి యువత గాంధి చూపిన మార్గంలో నడిచి అభివృద్ధి దిశగా పయనించాలని ఆయన పిలుపునిచ్చారు. స్థాని క సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, జిల్లా అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొ నగా, అంతకు ముందు క్లాక్‌టవర్ చౌరస్తాలో ఉన్న గాంధీజీ విగ్రహానికి మున్సిపల్ ఛైర్మన్ కెసి నరసింహులు, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రాజేశ్వర్‌గౌడ్, డిసిసిబి ఉపాధ్యక్షులు కోరమోని వెంకటయ్య, ముడా ఛైర్మన్ గంజి ఎంకన్న, పలువురు కౌన్సిలర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్

మహాత్మాగాంధీ అడుగుజాడల్లో నడవాలి

● దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్ చౌరస్తాలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్,అక్టోబర్ 2, ప్రభాతవార్త: గ్రామ స్వరాజ్యమే దేశప్రగతికి మూలమని,దేశానికి పల్లెలే పట్టుకొమ్మలని చాటిన పూజ్యబాపూజీ,జాతిపిత మహాత్మాగాంధీ అడుగుజాడల్లో యువత, నాయకులు నడుచుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు.గాంధీ జయంతి సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే భూత్పూర్ జాతీయ రహదారి కూడలిలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యం తెలంగాణలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో సాధ్యమౌతోందని చెప్పారు.సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ పాటుపడుతున్నారని పేర్కొన్నారు.దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నారన్నారు.అపరభగీరథుడిగా సీఎం కేసీఆర్ మిషన్‌కాకతీయ ద్వారా చెరువులు,రిజర్వాయర్లను నిర్మించి గ్రామాల్లో పచ్చని పొలాలు, పంటలకు ముఖ్యంగా దేశానికి వెన్నెముక అయిన రైతులకు ప్రోత్సాహం కల్పిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి,జిల్లా మత్స్య సహకార సంఘం పర్సన్ ఇంచార్జి మనెమోని సత్య నారాయణ,టీఆర్ఎస్ నాయకులు సత్తూరు నారాయణగౌడ్,తోక మురళిధర్‌గౌడ్,సత్తూరు చంద్రశేఖర్‌గౌడ్,శ్రీనివాస్‌రెడ్డి,దళితరత్న బోరింగ్ నర్సింహులు,గడ్డం రాములు, గడ్డం ప్రేమ్,మండి ఆటో వెంకటయ్య,గడ్డం యాదయ్య,ఆహ్మద్,యాసిన్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఈ మార్ట్ సూపర్ మార్కెట్,పాపులర్ ఆటోమొబైల్ గ్యారేజిలను ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు.

మహాత్మాగాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

● వనపర్తి అదనపు కలెక్టర ఆశీశ్ సంగ్వాన్

వనపర్తి,అక్టోబర్ 2 ప్రభాతవార్త: జాతిపిత మహాత్మగాంధీ ఆశయాలను, ఆదర్శాలను అందరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్ అన్నారు. ఆదివారం మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా ఐడీఓసీ కలెక్టరేట్‌లోని గాంధీ చిత్రపటానికి అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యగ్రహమే ఆయుధంగా అహింస, శాంతి మార్గంలో దేశానికి స్వాతంత్ర్య సముపార్జ చేసిన మహనీయుడు గాంధీఅని కొనియాడారు.వారు చూపిన మార్గంలో పయణించి దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నల్లమల వాసి శంకర్‌బాబుకు మహాత్మా జాతీయ పురస్కారం

లింగాల,అక్టోబరు2 ప్రభాతవార్త: సామాజిక సేవా కార్యక్రమాలను అందిస్తూ అందరికి స్ఫూర్తిగా నిలుస్తున్న నల్లమల ప్రాంతంలోని ఏజెన్సీ గ్రామమైన దారారంకు చెందిన సామాజికవేత్త, నూకల రాజు, మన్నెమ్మ, ఫౌండేషన్ ఛైర్మన్ డా. నూకల శంకర్‌బాబు మహాత్మా జాతీయ పురస్కారం అందుకున్నారు. ఆదర్శ కళానిలయం వ్యవస్థాపక అధ్యక్షులు చేరాల ప్రకాష్, లలిత ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఆబిడ్స్‌లో గల తెలంగాణ సరస్వత పరిషత్ భవనంలో భారత స్వాతంత్ర వజ్రోత్సవాలలో భాగంగా మహాత్మాగాంధి జయంతిని పురస్కరించుకుని వివిధ సేవాకళ, సాహిత్య, సామాజిక రంగాలలో విశిష్ట సేవలు అందించిన కళాకారులు, సామాజిక కార్యకర్తలు చేసిన సేవలు గుర్తింపుగా మహాత్మా జాతీయ పురస్కారం 2022ను శనివారం అందజేశారు. అందులో భాగంగా హైదరాబాద్‌లోని ఆబిడ్స్‌లో గల తెలంగాణ సారస్వత పరిషత్‌లో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో మహాత్మా జాతీయ పురస్కారాన్ని శంకర్‌బాబుకు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, తెలంగాణ పర్యాటక సంస్థ ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అందజేశారు. నూకల రాజమన్నెమ్మ ఫౌండేషన్ ద్వారా మారుమూల ప్రాంతాలలో ప్రత్యక్షంగా, పరోక్షంగా వివిధ సహాయ సహకారాలు అందజేస్తూ చేసిన సేవలను గుర్తిస్తూ ఈ పురస్కారాన్ని అందజేసి గౌరవించింది. నల్లమల అటవి ప్రాంతంలోని మారుమూల గ్రామాలలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను గుర్తించిన పలు జాతీయ సంస్థలు శంకర్‌బాబుకు అనేక పురస్కారాలుఅందజేయడంతో పాటు గౌరవ డాక్టరేట్ కూడా ప్రదానం చేశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పురస్కారం తనకు ఉత్తేజాన్ని ఇవ్వడంతో పాటు బాధ్యతను మరింత పెంచిందనిఅన్నారు. శంకర్‌బాబుకు పురస్కారం రావడం పట్ల ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఈ ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేశారు.

నల్లమల వాసి శంకర్‌బాబుకు మహాత్మా జాతీయ పురస్కారం అందజేస్తున్న దృశ్యం

కసాయి తండ్రి నిర్లక్ష్యం.. పసిపాప మృతి

● సకాలంలో వైద్యం ఆందక పది నెలల చిన్నారి మృతి
● పోలిస్‌స్టేషన్‌లో పిర్యాదు చేసిన తల్లి, భర్తను కఠినంగా శిక్షించాలని వినతి

బిజినేపల్లి,అక్టోబర్2, ప్రభాతవార్త: ఓ తండ్రి మొండి తనంతో ప్రవర్తించడంతో ఆభం శుభం తెలియని పసికందు ప్రాణాలు గాల్లో కలిశాయి.ఆపరేషన్ పత్రాలపై సకాలంలో సంతకం చేయ్యకపోవడంతో ఆ బిడ్డ కనుమూసింది.ఈ విషాద సంఘటన మండల పరిధిలోని గుడ్లనర్వ గ్రామంలో ఆదివారం వెలుగు చూసింది,గుడ్లనర్వ గ్రామానికి చెందిన మహేశ్వరిని,రేవల్లి గ్రామానికి చేందిన టపా,మహేష్‌కు మూడేళ్ళ క్రితం వివాహం జరిపించారు.వారికి ఒక కోడుకుతో పాటు పది నెలల కూతురు ఉంది ఈ క్రమంలో పాప గుండేకు రంధ్రం ఉందని తెలిసి పాపను బార్యను పుట్టింటిలోనే వదిలి వేల్లాడు,పాపకు ఏలాగైన ఆపరేషన్ చేయించాలని హైదారాబాదులోని నీలోపర్ ఆసుపత్రీలో కోంత కాలంగా వైద్యం చేయించింది పాపకు కచ్చితంగా ఆపరేషన్ చేయించాలని వైద్యలు సుచీంచడంతో సంబందిత పత్రాలపై తండ్రి సంతకం కావాలని ఆడగడదతో మహేశ్వరి తన భర్తను పాప ఆపరేషన్ పత్రాలపైన సంతకం చేయాలని ఆడగడంతో భర్త నీరాకరించాడని పాప ప్రాణాలు కాపాడుకోవాలంటే భర్త సంతకం తప్పని సరిగా కావాలని భాదితురాలు మహేశ్వరి గత నెల30న బిజినేపల్లి పోలీసులను ఆశ్రయించింది ఏలాగైన తన భర్తను పిలి పించి సంతకం చేయించాలని వేడుకుంది మహేశ్వరి పిర్యాధుపై స్పందించిన ఎస్సై కృష్ణ ఓబుల్‌రెడ్డి ముందు పాపను ఆసుపత్రీకి తీసుకేల్లాలని సలహా ఇచ్చి పంపించారు దీంతో చేసేది లేక ఒక రోజు ఆగి పాపను మళ్ళి హైదారాబాదు తీసుకేలుతుండగా మార్గ మద్యలోనే పాప మృతి చెందినట్లు భాదితురాలు తెలిపింది, పెంచి న చేతులలోనే ఆ బిడ్డ ప్రాణాలు పోవడంతో తల్లి గుండేలు పగి లేలా భోరున విలపించింది.పాప మృత దేహంతో బిజినేపల్లి పోలీస్‌స్టేషన్‌కు వచ్చి తన భర్తపై పిర్యాదు చేసింది తన పాప మృతికి కారణమైన తన భర్తను కఠినంగా శిక్షించాలని వేడుకుంది .పోలీస్‌లు తన భర్తను పిలిచి సంతకం చేయించీ ఉంటే తన బిడ్డ బతికేదని ఆవేదన వ్యక్తం చేసింది.ఏదేమైన చిన్న పాటి సంతకం లేక పసిపాప మృతి చేందడం ఆందరిని కలిచివేసింది,

మృతి చెందిన చిన్నారి

కోయిల్‌సాగర్ షెట్టర్లు మూసివేత

-తగ్గిన కోయిలకొండ,అంకిళ్ళ వాగుల ఉధృతి
-32.1 ఫీట్లకు తగ్గిన నిటినిల్వ
-కుడి,ఎడమ కాలువల ద్వారా ఆయకట్టుకు కొనసాగుతున్న నీటి సరఫరా

దేవరకద్ర రూరల్,అక్టోబరు 2 ప్రభాతవార్త: జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్‌కు ఆదివారం వరద ఉధృతి బాగా తగ్గింది. దీంతో తెరచిన ప్రాజెక్టు 2 షెట్టర్లను మూసివేశారు. గత మూడు రోజులుగా ప్రాజెక్టులోని వచ్చి చేరే నీటి ఉధృతి క్రమేపి పెరడగంతో కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 చేరడంతో ప్రాజెక్టు 2 షెట్టర్లను తెరిచారు. ప్రస్తుతం ప్రాజెక్టులో నీటి నిల్వ స్థోమత 32.1 ఫీట్లకు వచ్చి తగ్గింది.ప్రాజెక్టులోకి వచ్చి చేరే అంకిళ్ళ, కోయిలకొండ పెద్దవాగుల నుండి నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరడం బాగా తగ్గింది. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుండటంలో కోయిల్‌సాగర్‌కు జలకళ వచ్చింది. జలసవ్వడి చూపరులను మంత్రముగ్ధులను చేస్తుంది.ప్రాజెక్టు నిండుకుండను తలపిస్తుంది. ప్రాజెక్టులో కనుచూపు మేర నీరే కనిపిస్తుంది. ప్రాజెక్టులోకి పెద్ద మొత్తంలో నీరు వచ్చి చేరిందని తెలుసుకొన్న పర్యాటకులు ప్రాజెక్టును చూడటానికి అధికసంఖ్యలో కోయిల్‌సాగర్‌ను చూడటానికి తరలివస్తున్నారు.

ఆయకట్టుకు కొనసాగుతున్న నీటి సరఫరా..

కోయిల్‌సాగర్ ప్రాజెక్టు కుడి,ఎడమ కాలువల ద్వారా గత కొన్ని నెలలుగా ఆయట్టుకు నీటి సరఫరా కొనసాగుతూనే ఉంది. ప్రాజెక్టుకు వరద పోటెత్తడంతో ఆయకట్టుకు నీటి సరఫరాను అలాగే కొనసాగిస్తున్నారు.

మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

కల్వకుర్తి, అక్టోబర్2, ప్రభాతవార్త: తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండర్ వర్కర్స్ యూనియన్ కల్వకుర్తి మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షులు అధ్యక్షులు మహేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి వేధిక జిల్లా కన్వీనర్ ఏపీ మల్లయ్య హాజరై మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.21వేలు ఇవ్వాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, పండుగలకు, ఆదివారాలు సెలవులు ఇవ్వాలన్నారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ నవంబర్‌లో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలు నాగర్‌కర్నూల్ జిల్లాలో నిర్వహిస్తున్నామని, రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ మండల కార్యదర్శి శంకర్, ఉపాధ్యక్షులు బాలమైసమ్మ, సహాయ కార్యదర్శి పెంటయ్య, సభ్యులు అర్జున్, వెంకటయ్య, రామస్వామి, సాయమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చింత ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

మన్యంకొండలో ఘనంగా స్వామివారి తిరుచ్చిసేవ

దేవరకద్ర రూరల్,అక్టోబరు 2 ప్రభాతవార్త: జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ పూజకార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ప్రతి శనివారంరాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు ఈ సేవ నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తుల హరి నామశ్చరణ,కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది.ఈసందర్భంగాస్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలను నిర్వహించారు.

అంతర్జాతీయ స్టేడియం నిర్మించాలి

● హెచ్‌సిఎ అధ్యక్షుడు అజర్‌తో మంత్రి శ్రీనివాస్‌గౌడ్

క్రికెట్ మైదాన ఏర్పాటుకు సహకరించాలని అజర్‌ను కోరిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్,అక్టోబరు 2 ప్రభాతవార్త: క్రీడల్లో హైదరాబాద్ నగరంతో పాటు జిల్లాలో కూడా మరింత అభివృద్ధి జరగాల్సిన అవసరం ఉందని రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఉప్పల్‌స్థాయి అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మించాలని మంత్రి హెచ్‌సిఎ అధ్యక్షుడు మహ్మద్ అజహరుద్దిన్‌ను కోరారు. క్రికెట్ క్రీడాభివృద్ధిపై మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో హెచ్‌సిఎ అధ్యక్షుడు ఆదివారం భేటీ అయ్యారు. మహబూబ్‌నగర్‌లో గతంలో పలువురు ఆటగాళ్లు జాతీయస్థాయి క్రికెట్ పోటీల్లో రాణించారని భవిష్యత్ ఆటగాళ్లను సిద్దం చేసేందుకు స్థానికంగా అంతర్జాతీయ స్థాయి క్రికెట్ మైదానాన్ని ఏర్పాటు చేసేందుకు సహకరించాలని అజర్

ఘనంగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలు

మహబూబ్‌నగర్, అక్టోబరు2 ప్రభాతవార్త: జాతిపిత మహాత్మాగాంధి ఆశయ సాధనకు అందరం పునరంకితం కావాలని డిసిసి అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక క్లాక్ టవర్‌లో మహాత్మాగాంధి జయంతిని పురస్కరించుకుని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కార్యాల యంలో మహాత్మాగాంధి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొత్వాల్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో గాంధీజీ సేవలను గుర్తు చేసుకున్నారు.గాంధి సేవలు దేశంలోనే కాకుండా యావత్ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు. గాంధీజీ సిద్దాంతాలను ప్రపంచంలోని పలు దేశాలుఆచరి స్తున్నాయనిఅన్నారు.గాంధీజీ అడుగుజాడల్లో నడుద్దామని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో డిసిసిఉపాధ్యక్షుడు చంద్రకుమార్‌గౌడ్, పిసిసి కార్యదర్శులు ఎస్. వినోద్‌కుమార్, మీడియా సెల్ అధ్యక్షురాలు బి. అనిత,పట్టణ అధ్యక్షుడులక్ష్మణ్‌యాదవ్,నాయకులు శ్రీనివాస్‌గౌడ్, కరుణ కాంత్, బాలస్వామి, అజ్మత్ అలీ,తాహెర్ సుభాష్ కత్రి, ఎన్. రామిరెడ్డి, సత్యం, వెంకటలక్ష్మి, సుజాత, అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌టీపీ ఆధ్వర్యంలో: దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగం చేసిన మహాత్మాగాంధీ అశయాలను సాధించి, ప్రజలకు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందిచి, వారి అభివృద్ధికి ఎటువంటి అవరోధాలు కలుగకుండా ఉన్నప్పుడే అయన త్యాగానికి సార్థకతాని వైఎస్ఆర్‌టీపీ రాష్ట్ర నాయకులు, మహబూబ్‌నగర్ నియోజక వర్గం ఇంచార్జీ ఆర్. రవిప్రకాష్ అన్నారు.ఆదివారం గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని గాందీరోడ్ స్కూల్‌లోని అయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడారు.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయం లోపేదలకు అనేక సంక్షేమ పథకాలు పెట్టి అమలు చేసి ప్రజలకు సక్రమంగా అందించి వారి గుండేళ్లో చెరగని ముద్ర వేసుకున్నారని,అయన లేక పోయిన లబ్ధిపోందిన ప్రజలు మరువలేక అనుక్షణం చాల మందికి వైఎస్ సేవా కార్యక్రమాలు గుర్తు చేసుకుంటారని,దింతో వైఎస్ఆర్ మహా నాయకుడిగా ప్రజలు గుర్తించారని అన్నారు.ప్రస్తుత ప్రభుత్వం పేదల సంక్షేమం మరిచారన్నారు.ఈ కార్యరకమంలో మహేందర్‌జీ,ముందాచారి, అక్షయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి ప్రతినిధి,అక్టోబర్2 ప్రభాతవార్త: ఆదివారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయం వనపర్తి డీఎస్పీ ఆనంద్ రెడ్డి జాతిపిత మహాత్మగాంధీ 153వ జయంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మహాత్మ గాంధీ అహింస, శాంతి ఆయుధంగా చేసుకొని స్వతంత్ర పోరాటన్ని ముందుకు నడిపించి భారతదేశానికి స్వాతంత్ర్య తీసుకురావడంలో ముఖ్య భూమిక పోషించారని తెలిపారు. మహాత్మగాంధీ స్వతంత్ర సమరయోధుడిగా, అహింసావాదిగా యావత్ భారతావని ప్రభావితం చేసిన ఆయన వ్యక్తిత్వం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని డీఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డీఎస్పీ ఆనంద్ రెడ్డి,రిజర్వ్ ఇన్స్పెక్టర్ జగన్, స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ జలెంధర్ రెడ్డి, ఎస్సీ, పీఆర్‌ఓ రాజగౌడ్, ఎస్సీ సీసీ, మధు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మక్తల్,అక్టోబరు 2 ప్రభాతవార్త: గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా మక్తల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రోగ్రాం ఛైర్మన్ భాస్కర్‌రెడ్డి సహకారంతో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సూగూరు జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సర్వమత ప్రముఖులనుశాలువాకప్పి సత్కరించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రెటరీ డివి చారి, అడ్మినిస్ట్రేటర్ అక్కల సత్యనారాయణ, పిఎంజెఎఫ్ అనుగొండశ్రీనివాసులు, సభ్యులు కట్టా వెంకటేష్, పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

ఉప్పునుంతల,అక్టోబరు2 ప్రభాతవార్త: గాంధి జయంతిని పురస్కరించుకుని ఆదివారం గ్రామ పంచాయతీలలో గ్రామ సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారుల ఆధ్వర్యంలో గ్రామసభలు, గాంధి జయంతి, పెన్షన్ కార్డుల పంపిణీ, బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎంపిడిఓ కార్యాలయం ముందు మహాత్మాగాంధి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఎంపిఓ నారాయణతోపాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఉప్పునుంతలలో..మండల కేంద్రమైన ఉప్పునుంతలలో గాంధి జయంతి సందర్భంగా గ్రామ పంచాయతీ ఆవరణలో మహాత్మాగాంధి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామసర్పంచ్ సరితానంతరెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లయ్య, గ్రామస్తులు కట్టానంతరెడ్డి, రేషన్ డీలర్ల సంఘం ప్రధాన కార్యదర్శి పాపిశెట్టి కుమారస్వామి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉప్పరిపల్లిలో: మండలంలోని ఉప్పరిపల్లి గ్రామంలో గ్రామసర్పంచ్ అనంత ఇంద్రసేనారెడ్డి అధ్యక్షతన గాంధి జయంతి, గ్రామసభ, పింఛన్‌కార్డులు, బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటిసి ప్రతాప్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, ఉపసర్పంచ్ వెంకటయ్య, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సదగోడులో: సదగోడు గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామసర్పంచ్ మల్లారెడ్డి అధ్యక్షతన గాంధి జయంతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామసభ ఏర్పాటు చేశారు. తదుపరి బతుకమ్మ చీరలు, పెన్షన్ కార్డుల పంపిణీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు ఎంపిటిసి కవిత, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, వార్డు సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

పెద్దాపూర్‌లో: మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో గ్రామసర్పంచ్ కొత్త శిరీష రవిందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గాంధి జయంతి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం గ్రామసభ, ఆసరా పింఛన్ల కార్డులు, బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొత్త రవిందర్‌రావు, పంచాయతీ కార్యదర్శి మహేష్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సూర్యతండాలో: మండలంలోని సూర్యతండాలో గ్రామసర్పంచ్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బాలునాయక్ అధ్యక్షతన గాంధి జయంతి సందర్భంగా గాంధిజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామసభ, బతుకమ్మ చీరలు, పెన్షన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు ఎంపిడిఓ విజయభాస్కర్, జడ్పీటిసి ప్రతాప్‌రెడ్డి, పిరట్వాన్‌పల్లి ఎంపిటిసి బూరం మల్లేష్, పంచాయతీ కార్యదర్శి శశాంక్‌రెడ్డి,వార్డు సభ్యులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

లత్తిపూర్‌లో: మండలంలోని లత్తిపూర్ గ్రామంలో గ్రామసర్పంచ్ మల్లేష్ ఆధ్వర్యంలో గాంధి జయంతి, గ్రామసభ,బతుకమ్మ చీరలు, పెన్షన్ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌తో పాటు ఎంపిడిఓ విజయ భాస్కర్, జడ్పీటిసి ప్రతాప్‌రెడ్డి, ఎంపిటిసి బూరం మల్లేష్, గ్రామ ఉప సర్పంచ్ రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

తాడూరు. ఉప్పునుంతల గ్రామాలలో: మండలంలో గాంధి జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాలలో మహాత్మాగాంధి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల కే ంద్రమైన ఉప్పునుంతల, తాడూరు గ్రామాలలో వాసవి క్లబ్, ఆర్యవైశ్యులు, లయన్స్ క్లబ్ అచ్చంపేట వారి ఆధ్వర్యంలో గాంధి జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో రేషన్‌డీలర్ల సంఘం ప్రధాన కార్యదర్శి పాపిశెట్టి కుమారస్వామి, లయన్స్ క్లబ్ అచ్చంపేట అధ్యక్షులు బిక్కుమండ్ల వెంకటేష్, పాపిశెట్టి బాల్‌చంద్రయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్టానంతరెడ్డి, బందం బాలకృష్ణ, పాపిశెట్టి మధు, సాయిరాంగుప్త, కిషన్, శ్రీను, బిల్లకంటి రవిందర్, ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

నారాయణపేట,అక్టోబరు2 ప్రభాతవార్త: జాతిపిత మహాత్మాగాంధి జయంతి సందర్భంగా ఆదివారం గాంధీజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆయన జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ వనజ ఆంజనేయులుగౌడ్ గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ జాతిపిత మహాత్మాగాంధి సిద్ధాంతాలను అందించిన మహనీయుడని, శాంతియుత పోరాట పంథా ద్వారా హక్కులు సాధించుకునే మార్గాన్ని బోదించి, కోట్లాది మంది భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్రాలు అందించిన భారత జాతిపిత మహాత్మాగాంధి అని వారి సేవలు గుర్తు చేసుకున్నారు. జాతిపిత గాంధీ మహాత్ముని మార్గ దర్శకత్వంలో అహింసా మార్గంలో తెలంగాణ ఉద్యమం కొనసాగించి తెలంగాణ రాష్ట్రం సాధ్యం అయిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ జ్యోతి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నచింతకుంట,అక్టోబరు2 ప్రభాతవార్త : మహాత్మాగాంధి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని గ్రామసర్పంచ్ మోహన్‌గౌడ్ అన్నారు. ఆదివారం గాంధీ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ఉన్న గాంధీ మహాత్ముని విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆయన చూపిన అహింసా మార్గంలోనే సీఎం కెసిఆర్ ప్రత్యేక రాష్ట్రం సాధించారన్నారు. బంగారు తెలంగాణగా తీర్చిదిద్దుకోవడానికి అందరు కలిసికట్టుగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు మహమూద్, వార్డు సభ్యులు వెంకటేష్, వరప్రసాద్, ఎర్రన్న, నాయకులు యాకోబ్, శ్రీనివాసులుగౌడ్, కురువ గోపాల్, సి. సుదర్శన్, శేఖర్, ప్రతాప్,ఆర్నాల్డ్, ఐఎం రాజు,రియాజుద్దిన్, జి.రాజు,మలాకి, సి. మోష,చంద్రన్న,మహేందర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు నారాయణశెట్టి, వేణుగోపాల్‌శెట్టి, బాలేశ్వర్‌శెట్టి, ధనుంజయ్‌శెట్టి, భాస్కర్ శెట్టి పాల్గొన్నారు.

మక్తల్,అక్టోబరు2 ప్రభాతవార్త: జాతిపిత మహాత్మాగాంధి జయంతి సందర్భంగా ఆదివారం మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం దగ్గర జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మక్తల్ నియోజకవర్గ నాయకులు, నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాకిటి శ్రీహరి హాజరయ్యారు. అదేవిధంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బి. నర్సింహులు, మక్తల్ మండల కా ంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గణేష్‌కుమార్, మాగనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, కట్ట సురేష్, ఎం. శ్రీనివాసులు, మక్తల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవికుమార్, పెద్దింటి మల్లేష్, మక్తల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జి. రవికుమార్, మక్తల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోవర్ధన్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆనంద్, కట్ట వెంకటేష్, కున్సి నాగేందర్,కావలిరాజేందర్, నర్సింహరాజు, సిఎన్ మూర్తి, ఉదయ్‌కుమార్, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి టౌన్,అక్టోబర్2 ప్రభాతవార్త: శాంతి మార్గాలను ఎంచుకొని ఎలాంటి సమస్యనైనా పరిష్కరించుకోవచ్చని నిరూపించిన జాతిపిత మహాత్మ గాంధీని అందరు ఆదర్శంగాతీసుకొని ముందుకెళ్లాలని జడ్పీ చైర్మెన్ లోక్ నాథ్‌రెడ్డి అన్నారు. ఆదివారం గాందీ చౌక్ లో మహాత్మ గాంధీ విగ్రహానికి అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్, వేణుగోపాల్ లతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. సత్యాగ్రహమే ఆయుధంగా శాంతి మార్గంలో నడిచిన గాందీ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో: ఆదివారం 8.30 నిమిషాలకు గాంధీచౌక్ లోని మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా అచలపక్ష ఐక్యవేదిక నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అచలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ తెల్లవారి కబంధ హస్థాల నుండి భారత దేశానికి స్వాతంత్ర్య తేవడానికి శాంతి మార్గంలో ఉప్పు సత్యగ్రహ, శాంతి యాత్రలు చేసి భారతదేశానికి స్వాతంత్ర్య తెచ్చిన వారిలో బాపూజీ మొదటి వారిని స్మరించుకోవడం నివాళి అర్పించడం మన బాధ్యత అని, రాబోవు తరాలకు మనం చాటి చెప్పాలని.. ఎన్ని సంవత్సరాలైనా ఎవరూ మర్చిపోకుండా వారికి నివాళి అర్పిస్తూ ఉండాలని, ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి గద్దర్, ఉపాధ్యాయులు రాజారాం ప్రకాష్ వారి బృందం గాంధీజీ పై మంచా పాట పాడి నివాళి అర్పించారు. వారితో అచలపక్ష ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, మైనార్టీ అధ్యక్షుడు షఫీ, ఆకర్యదర్శి రమేష్, ఆత్మకూరు అధ్యక్షుడు అడ్వకేట్ ఆంజనేయులు, బీసీ నాయకులు బల్మూరు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో: తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఎంఏ ఖాదర్ పాష నివాళి అర్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 2న మాన జాతిపిత మహాత్మ గాంధీ గొప్పతనం గురించి ఒక్క ముక్కలు చెప్పాలంటే ఆయన భారతదేశానికి స్వతంత్ర్య సంపాందించి పెట్టిన మహాత్ముడు అని చెప్పుకుంటే అది తక్కువే అవుతుంది ఎందుకంటే దేశానికి స్వతంత్రం సాధించడం కోసం ఆయన ఎన్నో కష్టాలుపడ్డారు ప్రజాస్వామ్యంలో గాంధీ అనే ఒక మహనీయులను నేడు ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ షఫీ, జిల్లా ఆర్యవైశ్య నాయకులు రాజేష్ కుమారనశెట్టి, కె.బాలు నాయుడు, మండల నాయకులు పిక్కిలి బాలయ్య, టౌన్ అధ్యక్షుడు రఘు నాయుడు, టౌన్ ప్రదాన కార్యదర్శి శాంతారాం నాయక్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి పట్టణంలో: స్వాతంత్ర్య సమరయోధుడు జాతిపితా మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని టీఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు పలుస రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షుడు పలుస రమేష్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, నాగమ్మ, కౌన్సిలర్లు పాకనాటి కృష్ణ, బండారు కృష్ణ, గంధం శరవంద, స్టార్ రహీం, ఎల్ఐసీ కృష్ణ, ఉస్మాన్, జోయేబ్, డి.దానేలు, వెంకటేష్, తోట శ్రీను, గొర్ల దానేలు, పాల్గొన్నారు.

అమరచింత,అక్టోబర్ 2 ప్రభాతవార్త: స్వతంత్ర్య సమరయోధులు మహాత్మ గాంధీ జయంతి వేడుకలు ఆదివారం అమరచింత లో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వి.మంగమ్మ గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అలాగే బస్టాండ్‌లో ఉన్న మహాత్మగాందీ విగ్రహానికి అమరచింత పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పూలమాలలు వేసి నివాధి అర్పించారు. టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎ.నరసింహులు గౌడ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాధి అర్పించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జుబేర్ అహ్మద్, మాజీ ఎంపీటీసీ మహంకాళి విష్ణు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

పెబ్బేరు రూరల్,అక్టోబర్ 2 ప్రభాతవార్త: పెబ్బేరు మండలం పెంచికలపాడు గ్రామంలో మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా సర్పంచ్ గోవింద నాయుడు ఆధ్వరంలో ఘనంగా నిర్వహించారు. మహాత్మ గాంధీ శాంతియుత మార్గలో ఆనాటి బ్రిటీష్ పాలన ద్రోహులను పాలత్రోలడానికి ఉద్యమాలు చేసి దేశం కోసం పోరాడి స్వతంత్ర్యాన్ని సాధించిన మహానుభావుడు గాంధీజీ అని ఆయన జయంతి జరుపుకోవడం సంతోషంగా ఉంది ఈనాటి యువతరం గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా నడుచుకొని శాంతియుత మార్గంలో నడవాలని గ్రామ ప్రజలకు యువకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి ఆంజనేయులు, సింగిల్‌విండో డైరెక్టర్ నరసింహనాయుడు, వెంకటన్న నాయుడు, కె.నరసింహ, బి.వెంకట స్వామి,ఎస్.సింగోటం గ్రామ ప్రజలు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

దేవరకద్ర రూరల్,అక్టోబరు2 ప్రభాతవార్త: దేవరకద్రలో ఆదివారం జాతిపితా మాహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాత యంపీడీఓ కార్యాలయం వద్దనున్న మాహాత్మాగాందీ విగ్రహానికి పూలమాలలు వేసినివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి,పార్టీ పట్టణ అధ్య క్షుడు బొల్గంబాల్‌రాజ్,కొండ భాస్కర్‌రెడ్డి,యూత్ నాయకుడు మెడికల్ షాపు రాము,బీసు శ్రీనివాస్‌రెడ్డి,కొండశ్రీనివాస్‌రెడ్డి,అంజనేయులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ వద్ద..దేవరకద్ర మేజర్ గ్రామపంచాయతీ వద్ద ఆదివారం జాతిపితా మాహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండ విజయలక్ష్మీ, యంపీడీఓ శ్రీనివాస్,ఈఓ సీత్యానాయక్,బాల్‌రాజ్, యుగేందర్‌రెడ్డి, రాము, వీరారెడ్డిలతో పాటు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆయా గ్రామాలలో: దేవరకద్ర మండలంలోని ఆయా గ్రామాలలో ఆదివారం జాతిపితా మాహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాహాత్మాగాందీ విగ్రహాలకు,చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల సర్పంచులు,ప్రజాప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జంతువుల పట్ల హోంగార్డ్ మానవత్వం

వనపర్తి టౌన్,అక్టోబర్ 2 ప్రభాతవార్త: పోలీసులు మనుషులనే కాదు జంతువులను కూడా కాపాడి ప్రేమ చూపిస్తారని హోంగార్డ్ కృష్ణసాగర్ ఆదివారం జిల్లా కేంద్రంలో రమేష్ బాబు ఆసుపత్రి ఎదురుగా వెళ్తున్న కుక్క పిల్లను గమనించని గుర్తు తెలియని వాహనం కుక్కపిల్ల వెనకకాళ్లపై వెళ్లడంతో కుక్క వెనకి కాళ్లు పూర్తిగా విరిగిపోయి తీవ్ర రక్త గాయాలతో పడి ఉన్న కుక్కపిల్లను చూసి చలించిపోయిన స్థానికులు రాజీవ్ చౌక్ లో ట్రాఫిక్ నిధులు నిర్వహిస్తున్న జంతుప్రేమికుడు కృష్ణ సాగర్ కు సమాచారం అందించారు. వెంటనే కాలు విరిగిపోయిన కుక్క దగ్గరకు చేరుకున్న కృష్ణ సాగర్ కుక్క పిల్లకు పాలు తాగించి స్థానికంగా ఉండే లక్ష్మి ల్యాబ్ కు తీసుకెళ్లి కుక్కపిల్ల కాళ్లకు ఎక్స్ రే తీయించి డాక్టర్ సలహా తో సిమెంట్ కట్టు కట్టించి తన వెంట కుక్కపిల్లను తీసుకొని కృష్ణ సాగర్ పర్యవేక్షణ లో ఉంచుకొని పూర్తిగా గాయం మానిన తరువాత వదిలిపెడతానని కృష్ణ సాగర్ తెలిపారు. కృష్ణ సాగర్ జంతువులపై చూపించిన అభిమానానికి స్థానికులు సాగర్‌ను అభినందించారు.కృష్ణసాగర్ వెంట ల్యాబ్ టెక్నిషియన్ తిలక్‌గౌడ్,నరేష్,సురేందర్, అనిరుధ్,భాష, అచల్, అవినాష్ ఉన్నారు.

కాళ్లు విరిగిపోయిన కుక్క పిల్లకు చికిత్స అందిస్తున్న వైద్యులు

నిత్య పూజలందుకుంటున్న దుర్గామాత



వెల్దండ, అక్టోబర్ 2, ప్రభాతవార్త: దేవీశరన్నవరాత్రోత్సవాలు వెల్దండ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో అంగరంగా వైభవంగా కొనసాగుతున్నాయి. మండల కేంద్రంలోని బుధవార్‌పేట ఆంజనేయస్వామి దేవాలయంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత ఆదివారం సరస్వతి దేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్టీసీ బస్టాండ్‌లో, పాండురంగనాయక దేవాలయంలో దుర్గామాతను ప్రతిష్టించి నిత్యం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమాల్లో భాగంగా ఉదయం సుప్రభాత సేవ, అఖండ దీపారాధన, దంపతులచేత ప్రత్యేక కుంకుమార్చన కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. వేద పండితులచే వేద పారాయణము మరియు బాలభోగము,విష్ణు సహస్రనామము, లలిత సహస్ర నామములు, హనుమాన్ చాలీసాలు గావించారు. ఉత్సవాల్లో భాగంగా బుధవార్‌పేట ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రతిష్టించిన అమ్మవారిని తలకొండపల్లి జెడ్పీటీసీ, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఉప్పల వెంకటేష్, కల్వకుర్తి లయన్స్‌క్లబ్ అధ్యక్షులు కలిమిచెర్ల రమేష్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జూలూరి సత్యనారాయణ పూరి రమేష్, ఉప్పు బాలస్వామిదంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఉప్పల వెంకటేష్, కలిమిచెర్ల రమేష్‌లను ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు పూరి రమేష్‌లు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం, ప్రసాద వితరణ గావించారు. కార్యక్రమంలో పీఆర్ఓ మిర్యాల రాజయ్య, సభ్యులు చిగుళ్లపల్లి శ్రీధర్, పూరి వజ్రలింగం, ఉప్పు ఆంజనేయులు, అనిల్, సంతోష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

దేవరకద్ర రూరల్,అక్టోబరు2 ప్రభాతవార్త: దేవరకద్ర మండలంలో ఆదివారం దుర్గామాత అమ్మవారు నిత్యపూజలందుకొన్నారు. గత కొన్ని రోజులుగా దేవీశరన్నవరాత్రి వేడుకలు మండలంలో ముమ్మరంగా జరుగుతున్నాయి. అందులో భాగంగానే ఆయా గ్రామాలలో ప్రత్యేకంగా ముస్తాబు చేసిన మండపాలలో దుర్గామాత అమ్మవారిని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేస

గిరిజన బాంధవుడు సీఎం కెసిఆర్

◆ మండల ఎస్టీసెల్ అధ్యక్షులు సురెందర్ నాయక్

చిన్నచింతకుంట, అక్టోబరు 2 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గిరిజన బాంధవుడు అని మండల ఎస్టీసెల్ అధ్యక్షులు సురెందర్ నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఎస్టీసెల్ మండల అధ్యక్షులు సురెందర్ నాయక్ ఆధ్వర్యంలో గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు జిఓ అమలు చేస్తూ జిఓను జారీ చేసినందుకుగాను ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో ఎస్టీసెల్ మండల అధ్యక్షులు సురెందర్‌నాయక్ ఆధ్వర్యంలో కెసిఆర్, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిల చిత్రపటాలకు క్షీరాభిషేకాలు నిర్వహించారు. అనంతరం గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సురెందర్ నాయక్

కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎస్టీసెల్ మండల అధ్యక్షులు సురెందర్ నాయక్

మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి నిరంతరం పాటుపడుతుందని అందులో భాగంగా ఇచ్చిన హామీ మేరకు 6 శాతం ఉన్న రిజర్వేషన్లు 10 శాతానికి పెంచడం అభినందనీయమన్నారు. గిరిజనులకు రిజర్వేషన్ల పెంపు హామీని నిలబెట్టుకున్నాడని ఆయన తెలిపారు. గిరిజనులు సీఎం కెసిఆర్‌ను మరిచిపోలేరని ఇంతటి సాహసోపేతమైన గిరిజన రిజర్వేషన్ తీసుకున్న కెసిఆర్ వెంట గిరిజన సమాజం నిలబడుతుందని ఆయన తెలిపారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి గిరిజనులకు సుపరిపాలన అందించిన మహనీయుడు కెసిఆర్ గిరిజన ఆర్థిక అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. గిరిజనుల పక్షపాతి అయిన సీఎం కెసిఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎస్టీసెల్ ఉపాధ్యక్షుడు రమేష్ నాయక్, ఎస్టీసెల్ కమిటి సభ్యులు బాబునాయక్, పాలునాయక్, రాములునాయక్, గోపాల్‌నాయక్, భాస్కర్ నాయక్, రవినాయక్, నర్సింలు నాయక్, దాసునాయక్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీసరస్వతి దేవికి ప్రత్యేక పూజలు

చిన్నచింతకుంట,అక్టోబరు 2 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్రం ఆవరణలో 1995,1996 పదవ తరగతి విద్యార్థులు ఏర్పాటు చేసిన శ్రీ సరస్వతి దేవి విగ్రహానికి ఆదివారం దివ్య నక్షత్రం తొమ్మిది రోజుల దేవి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా 1995-96 బ్యాచ్ విద్యార్థులు రామలింగం, అరుణ, జ్యోతి, కోమటి వేణుగోపాల్ శెట్టి, శ్రీ సరస్వతి దేవి విగ్రహానికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు విద్యార్థులకు 10 పలకలు, 10 నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు.

దుర్గా నవరాత్రి ఉత్సవాలు

పెబ్బేరు రూరల్,అక్టోబర్ 2 ప్రభాతవార్త: పెబ్బేరు పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పెబ్బేరు మండల కేంద్రంలోని ఆర్యవైశ్యుల సంఘం వారిచే సోమవారం సాయంత్రం 6గంటలకు నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీశ్రీ వీరభద్ర స్వామి నందికోల సేవ కార్యక్రమం చేయుటకు సంఘం వారు నిర్ణయించారు. సోమవారం సాయంత్రం 5గంటలకు వీరభద్రస్వామి విగ్రహం కలవరాళ్ల ప్రభాకర్ శెట్టి వారి ఇంటి నుండి భాజా భజంత్రీలచే ఊరేగింపుగా శ్రీ కన్యకాపరమేశ్వరి గుడిలో గల శివాలయంలోకి ఊరేగింపుగా తీసుకురాబడను. తరువాత వీరభద్ర స్వామి, శివుని దగ్గర పూజలు అందుకొని సాయంత్రం 7గంటల నుండి కన్యకా పరమేశ్వరి గుడి ప్రాంగణంలో ఖడ్గమాల సన్నాలతో కూడిన వీరభద్ర స్వామి నందికోల సేవ కార్యక్రమం సంపూర్ణంగా జరుగుతుంది. ఈ కార్యక్రమానికి మహిళలు, పుర ప్రముఖులు, భక్తులు, హిందూ బంధువులు, వీరవైశ్య సంఘం, అందరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి ఆశీర్వాదం పొంది, స్వామి వారి కృపకు పాత్రులు కావాలని సంఘం నిర్వాహకులు తెలిపారు.

మైసమ్మ ఆలయంలో మాజీ ఎమ్మెల్యే పూజలు

మైసమ్మ ఆలయంలో ఉత్సవ పూజలను తిలకిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్

నవాబుపేట,అక్టోబర్ 2,ప్రభాతవార్త: మండలంలోని శ్రీశ్రీశ్రీ మైసమ్మ అమ్మవారి ఆలయంలో జరుగుతున్న శరన్నవరాత్రుల మహోత్సవాలకు కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ హాజరయ్యారు. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన సరస్వతీ పూజ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో వుండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. విజయదశమి సందర్భంగా మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ ఆచారాం ప్రకారం ఉత్సవాలకు అతిథిగా హాజరైన ఎర్రశేఖర్‌తో పాటు మండల పార్టీ నాయకులను ఆలయ చైర్మన్ పాశంగోపాల్ ఆధ్వర్యంలో సిబ్బంది శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి బంగ్లరవి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఫిషరీస్ సెక్రటరీ కోట్లరాజేశ్, మైనారిటీ నాయకులు కొల్లూరుఖాజ, మైనొద్దీన్, శబ్బీర్, అజహర్‌అలీ, సలావుద్దీన్, మండల సీనియర్ నాయకులు రామ్మోహన్‌గౌడ్, మరికంటిరాములు, సందపెంటయ్య పాల్గొన్నారు.

సరస్వతిదేవి ఆవతారంలో అమ్మవారు

బిజినేపల్లి,అక్టోబరు2 ప్రభాతవార్త: దేవి నవరాత్రులలో బాగంగా 7వ రోజు ఆదివారం సరస్వతిదేవి ఆవతారంలో ఘనంగా పూజలు అందుకున్నారు .మండలంలోని ఖానాపూర్. పాలెం, బిజినేపల్లి, గంగారం, మహదేవునిపేట, తదితర గ్రామాలలో ఏర్పాటు చేసిన అమ్మవార్లకు భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. ప్రతి రోజు వివిద రూపాలలో పూజలు అందుకున్న అమ్మవారు సరస్వతిదేవి ఆవతారంలో పూజలు అందుకోవడంతో భక్తులు తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి ముగ్గురు పిల్లలకు పలకలు పంపిణి చేశారు. మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలోని అమ్మవారిని బిజెపి ఆసెంబ్లి ఇంచార్జ్ దిలీపాచారి దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పెంట్లవెల్లి,అక్టోబరు2 ప్రభాతవార్త: దేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని పెంట్లవెల్లి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లోని దేవాలయాలలో నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఆదివారం మూలా నక్షత్రం కావడంతో పలు దేవాలయాల్లో అమ్మవారిని సరస్వతి దేవిగా అలంకరించి చిన్నారులతో అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జటప్రోలు గోపాలపురం గ్రామంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో భక్తులు సుధాకర్ యాదవ్, తిరుపాలు, వేణుగోపాల్, గిరిధర్‌గౌడ్, భాస్కర్ పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని వృద్ధుడు మృతి

అయిజ,అక్టోబరు 2 ప్రభాతవార్త: పట్టణంలో సంచరిస్తున్న వృద్ధుడు శనివారం సాయంత్రం జరిగిన ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో వృద్ధుడికి తీవ్ర గాయాలయ్యాయని స్థానిక పోలీసులు తెలిపారు. స్థానిక ఎస్సై నరేష్‌కుమార్ వారి సిబ్బంది ఆయనను గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా ఆదివారం ఆయన మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. అయితే ఆయన దగ్గర ఎలాంటి ఆధారాలు దొరకకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తి అని ఆయన వయసు 55 సంవత్సరాలు ఉండొచ్చని ఆయన ఫొటోను గుర్తించి సమాచారం అందించాలని స్థానికులతో పాటు మండల పరిసర ప్రాంత ప్రజలకు సమాచారం అందించారు.

యువత క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలి

పాన్‌గల,అక్టోబర్ 2 ప్రభాతవార్త: యువత క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని, గ్రామీణ స్థాయి నుంచి క్రీడల్లో రాణించాలని పుట్టిన గడ్డకు పేరు ప్రతిష్టతలు తీసుకురావాలని పాన్‌గల్ ఎస్ఐ నాగన్న పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మండల కేంద్రానికి చెందిన యువకులు దసరా పండుగను పురస్కరించుకొని నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలనుఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూగ్రామీణ స్థాయి నుంచి క్రీడలలో రాణించేం దుకు తమలో ఉన్న ప్రతిభను తనంతటతాను వెలికి తీసుకునేందుకు ఇలాంటి క్రీడాపోటీలు దోహదపడతాయని అన్నారు. యువత గ్రామాలలో చెడు మార్గాల వైపు వెళ్లకుండా తమకు నిచ్చిన క్రీడపై శ్రద్ధ వహిస్తే చాలా గొప్పవారు గా గుర్తిం పబడతారని తెలిపారు. మద్యం గంజాయి ఇతర చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలని అన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా భావించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గెట్ పోటీల నిర్వహకులు పాల్గొన్నారు.

జెబిఎం జిల్లా కో ఆర్డినేటర్‌గా ఎస్.సుదర్శన్ నియామకం

మహబూబ్‌నగర్,అక్టోబరు 2 ప్రభాతవార్త: జవహర్ బాల్ మంచ్ జిల్లా కో ఆర్డినేటర్‌గా జిల్లా కేంద్రానికి చెందిన ఎస్. సుదర్శన్ నియమితులయ్యారు. ఈ మేరకు సుదర్శన్‌ను నియామకం చేస్తూ జెబిఎం రాష్ట్ర అధ్యక్షుడు రిషికేష్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. సుదర్శన్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా కూడా వ్యవహరించారు. జెబిఎం జిల్లా కో ఆర్డినేటర్‌గా నియామకమైన సుదర్శన్‌ను ఆదివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్‌తో పాటు ఇతర నాయకులు ఘనంగా సన్మానం చేశారు. పూలమాలు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు కొత్వాల్ మాట్లాడుతూ పార్టీకోసం పనిచేసే నాయకులకు తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. జెబిఎం సంస్థ ఆధ్వర్యంలో పిల్లల హక్కుల కోసం కృషి చేయాలని కోరారు. జెబిఎం జిల్లా కో ఆర్డినేటర్ సుదర్శన్ మాట్లాడుతూ జవహర్ బాల్మంచ్ అనేది ఏడు సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల వయసు గల పిల్లల కోసం ఏర్పాటు చేయబడిన సంస్థ 20వ శతాబ్దపు గొప్ప రాజకీయవేత్త, రోల్ మోడల్‌లో ఒకరైన భారత మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గౌరవార్థం ఈ సంస్థ పేరు పొందింది. దేశ భవిష్యత్తు పిల్లల చేతుల్లోనే ఉందన్న స్పృహ ఈ సంస్థ దృఢంగా నమ్ముతుంది. పిల్లల జీవితాలను రక్షించడానికి వారి హక్కులను రక్షించడానికి వారి సామర్థ్యాన్ని

సుదర్శన్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పూర్తి చేయడంలో సహాయపడడానికి బాల్యం నుంచి యుక్త వయసు వరకు ఈ సంస్థ పని చేస్తుంది. పిల్లలను దృఢంగా పెంపొందిన లౌకిక విలువలతో, ప్రపంచంలోనే ఈ గొప్ప ప్రజాస్వామ్యంలో గర్వించేలా చేయడం ఈ సంస్థ ముఖ్య లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు చంద్రకుమార్‌గౌడ్, పిసిసి కార్యదర్శులు ఎస్. వినోద్‌కుమార్, డిసిసి మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బి. అనిత మధుసూదన్‌రెడ్డి, మీడియా సెల్ కన్వీనర్ సిజె బెనహర్, పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, మీడియా సెల్ అధ్యక్షులు సిజె బెనహర్, నాయకులు బాలస్వామి, అజ్మత్ అలీ, మల్లు నర్సింహారెడ్డి, తాహెర్ సుభాష్ కత్రి, ఎన్. రామిరెడ్డి, సేవాదళ్, మహిళా కాంగ్రెస్ విభాగం నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

సమాజానికి ఉపయోగపడే పనులు చేపట్టేందుకు ముందుండాలి

◆ కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

పాన్‌గల్,అక్టోబర్ 2 ప్రభాతవార్త: సమాజానికి ఉపయోగపడే పనులు చేపట్టేందుకు దాతలు ముందుకు రావాలని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం మహాత్మ గాంధీ జయంతిని పురస్కరించుకొని మండల పరిధిలోని రేమొద్దుల గ్రామానికి చెందిన పిట్ల కతాల్ తన సొంత ఖర్చులతో బస్టాండ్ చౌరస్తాలోని శాఖ గ్రంథాలయం ముందు ఏర్పాటు చేసిన జాతిపిత గాంధీ విగ్రహాన్ని ఎమ్మెల్యే బీరం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రేమొద్దుల గ్రామానికి చెందిన మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో ఆర్థికంగా ఉండేవారు చాలా మేరకు ఉంటారని అలాంటి వారు దాతృత్వాన్ని చాటుకుంటూ గ్రామంలో అవసరమయ్యే పనులు చేపట్టాలని పిలుపునిచ్చారు. గ్రామంలో మహాత్మ గాంధీ విగ్రహం ఉండడం ద్వారా స్వాతంత్ర్య పోరాట ఉద్యమంలో గాంధీ చేపట్టిన శాంతియుతపోరాటం మన కళ్లకు కట్టినట్లు కనపడుతుందని అలాంటి మహనీయున్ని స్ఫూర్తిగా తీసుకుంటూ ముందుకు సాగేందుకు వీలుంటుందని అన్నారు. తన సొంత ఖర్చులతో మహాత్మ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన కతాల్ ను ఎమ్మెల్యే అభినందించారు. కతాల్ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అనంతరం గ్రామంలో పలు కారణాలతో మృతి చెందిన వారి కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు.. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ కిషన్ నాయక్, డైరెక్టర్ దామోదర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ మోటూరి మంజుల తిరుపతయ్య, ఎంపీడీఓ నాగేశ్వర్ రెడ్డి, మండల రైతు బంధుఅధ్యక్షుడు వెంకటయ్యనాయుడు, తెరాస నాయకులు దశరథ నాయుడు, రామ్మూర్తి నాయుడు, దేవేందర్ నాయుడు, ఎంపీటీసీలు భాస్కర్ రెడ్డి, సుబ్బయ్య, దవాజిపల్లి సర్పంచ్ వెంకటయ్య యాదవ్, సంగిల్‌విందో డైరెక్టర్ ప్రసాద్ గౌడ్, తిరుపతయ్య, కరుణాకర్ రెడ్డి, హనుమంతు రెడ్డి, చంద్రు నాయక్, తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రేమొద్దులలో గాంధీజీ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే బీరం

ఘనంగా గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

గాంధీజీ,లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

వనపర్తి టౌన్,అక్టోబర్ 02 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా వనపర్తి జిల్లా, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీసీసీ సభ్యులు డి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో గాంధీ 153వ జయంతిని ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగావనపర్తి జిల్లా అధ్యక్షుడు శంకర్ ప్రసాద్ పాల్గొన్నారు. వనపర్తి పట్టణంలో గాంధీ చౌక్ లోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నేడు స్వతంత్ర్య సమరయోధుడు మాజీ ప్రధని భారతరత్న, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం దగ్గర కాంగ్రెస్ పార్టీ శ్రేణులు లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా అధ్యక్షుడు శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ అహింసా, సత్యాగ్రహం అనే ఆయుధాలతో స్వతంత్ర సంగ్రామం ముందుకు నడిపించిన మహాత్మ గాంధీ హక్కుల సాధనకై శాంతియుత పోరాట మార్గాన్ని ప్రవేశపెట్టి దాని ఆచరణలో చూపిన మహనీయుడు అని కుల వివక్ష లేని సమ సమాజం స్థాపనకు కృషి చేసిన మన జాతిపిత మహాత్మ గాంధీ అలాంటి మహనీయుడుకి జయంతి సందర్భంగా మా ఘననివాళి అర్పిస్తున్నాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శి తిరుపతయ్య, రాష్ట్ర నాయకులు ధనలక్ష్మి, ఓబీసీ జిల్లా చైర్మెన్ కోట రవి, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు కమ్మర్ మియ, మైనార్టీ నాయకులు అనీస్, మున్సిపల్ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ రాధాకృష్ణ, మాజీ కౌన్సిలర్ చీర్ల చందర్, మాజీ ఉపసర్పంచ్ చీర్ల జనార్దన్, మాజీ కౌన్సిలర్ కృష్ణబాబు, ఆరష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి సిరాజ్, దిన్ ఉమ్మల రాములు, జిలాన లయూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దివాకర్,

యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాబా, కదిరె రాములు, సేవాలాల్ జిల్లా అధ్యక్షుడు గొర్ల జాన్, సేవాదళ్ ఉపాధ్యక్షుడు ఇర్షద్, మన్నెంకొండ, రోహిత్, దిలీప్, నాగరాజు, ద్వారపోగు విజయ్, తిరుపతయ్య, నరసింహ,ల క్ష్మయ్య, వెంకటయ్య, వెంకటేష్, ఇంద్ర, నాగన్న, ద్వారపోగు వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో: వనపర్తి నియోజకవర్గం జిల్లా కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించార. అనంతరం పార్టీ కార్యాలయంలో మాజీ ఉపప్రధానిలాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బి.రాములు, వనపర్తి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నందిమల్ల అశోక్, వనపర్తి మాజీ జడ్పీటీసీ సభ్యులు ఏర్పుల వెంకటయ్య యాదవ్ మాట్లాడుతూ సత్యం, అహింస మార్గాలను ఆయుధాలుగా గాంధీ స్వాతంత్ర్య సంపాదించారు అని నీతి నిజాయితీ, నిరాడంబరతకు నిదర్శనం శాస్త్రి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐ.టీడీపీ నాయకులు జిల్లా కార్యలయ కార్యదర్శి టీడీపీ గౌస్, నాగర్‌కర్నూలు పార్లమెంట్ సంయుక్త కార్యదర్శి మహ్మద్, దస్తగిరి, వనపర్తి పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యదర్శి ఎండి.ఖాదర్, వనపర్తి పట్టణ తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘం టీఎన్‌టీయుసీ ఆటో యూనియన్ అధ్యక్షుడు కొత్త గొల్ల శంకర్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సమిష్టిగా పాటుపడుదాం: సర్పంచ్

దేవరకద్ర రూరల్,అక్టోబరు2 ప్రభాతవార్త: గ్రామాభివృద్ధికి అందరం సమిష్టిగా పాటుపడుదామని దేవరకద్ర మండలం కౌకుంట్ల గ్రామ సర్పంచ్ స్వప్న కిషన్‌రావు అన్నారు. కౌకుంట్లలో ఆదివారం స్థానికి గ్రామాపంచాయతీ వద్ద గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ స్వప్నకిషన్‌రావు మాట్లాడారు. గ్రామాభివృద్ధే ధ్యేయంగా పెట్టుకొని పని చేద్దా మన్నారు. దేనినైన అందరం కలసిమెలిసి ఐక్యమత్యంగా పనిచేస్తే ఆదిసఫలీ కృతం అవుతుందన్నారు. కౌకుంట్ల కొత్త మండలంగా అవుతున్నందున అంద రికి ఎంతో సంతోషం కల్గుతుందన్నారు. ఆ సంతోషాన్ని అలాగే కొనసాగిస్తూ అభివృద్ధికి బాటలు వేసుకొందామన్నారు. ఈ విషయంలో గ్రామస్థులంతా సహకరించాలన్నారు.

మహాత్మాగాంధీ జయంతీ వేడుకలు: ఈ సందర్భంగా కౌకుంట్లలో ఆదివారం మహాత్మాగాంధీ జయంతీ వేడుకలను నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి

కౌకుంట్ల గ్రామసభలో ప్రసంగిస్తున్న సర్పంచ్ స్వప్నకిషన్‌రావు

పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న కిషన్‌రావు, ఉపసర్పంచ్ నరసింహ్ములు, యంపీటీసీ కిష్టన్న, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, రవీందర్‌రెడ్డి, బాలన్న, శేఖర్‌రెడ్డి, శివకుమార్‌లతో పాటు వార్డు సభ్యులు, ఆశవర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

శ్రీవాగ్దేవి సరస్వతి అవతారంలో వాసవిమాత

ఉప్పునుంతల,అక్టోబరు2 ప్రభాతవార్త : దేవి శరన్నవరాత్రులలో భాగంగా 7వ రోజు ఆదివారం అమ్మవారు శ్రీ వాగ్దేవి సరస్వతి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన మంటపాలలో అమ్మవారిని తెలుపు రంగు చీరతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రమైన శివాలయంలో దుర్గామాత కమిటి బిసి కాలనీలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అటుకులు, బెల్లం, శనగపప్పు, కొబ్బెర నైవేద్యం సమర్పించారు. అనంతరం పూజారి శ్రీనివాస్‌శర్మ తీర్థ ప్రసాద విత రణ చేశారు. కార్యక్రమంలో కట్టా సుగుణమ్మ, కర్నాటి సుమలత, తుమ్మల అనిత, పెద్దిరెడ్డి సునిత, కట్టకల్పన, రమా దేవి, బందంబాలకృష్ణ, విశ్వప్రసాద్, పాపిశెట్టి మధు, చిల్క రాంరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

ప్రజలంతా సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

● వనపర్తి జిల్లా కలెక్టర్ షేక్‌యాస్మిన్‌భాష

వనపర్తి ప్రతినిధి,అక్టోబర్ 2 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా కలెక్టర్ ఫోన్ నెంబర్ 91 8848042248 ద్వారా ఎవరైనా ఫేక్ మెసేజ్ లను లేదా డబ్బులు అడిగినట్లు ఫోన్ కాల్ వచ్చినచో వాటిని నమ్మవద్దని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధికారులు, ప్రజలు జాగ్రత్తగా ఉండి తన ఫోటోలతో వచ్చే ఫేక్ మెసేజలకు రెస్పాండ్ కావొద్దని 91 8848042248 నెంబర్ కు తన ఫోటో పెట్టుకొని, ఆనెంబర్‌తో జిల్లా అధికారులకు సైబర్ నేరగాళ్లు వాట్సప్ మెసేజ్‌లు పెట్టినట్లు జిల్లా కలెక్టర్ దృష్టికి వచ్చినట్లు ఆమె వివరించారు. అఆలంటి మెసేజ్‌లు వస్తే పొరపాటుననమ్మకూడదని ఎవరూ మోసపోకూడదని ఎలాంటి ఆన్‌లైన్ పేమెంట్ చేయవద్దని ఆమె కోరారు. ఈ విషయంపై సంబందిత పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష తెలిపారు. తొందరలోనే ఫేక్ మెసేజ్‌లుపెట్టే సైబర్ నేరగాళ్లను పట్టుకుంటారని అందరు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు.

రూ.2.50లక్షలు ఎల్ఓసీ అందజేసిన మంత్రి

గోపాలపేట,అక్టోబర్2 ప్రభాతవార్త: గోపాలపేట మండలం బుద్దారం పాటిగడ్డ తాండాకు చెందిన మూడావత్ భాస్కర్ కుటుంబానికి వ్యవసాయశాఖ మంత్రి నిరంజనరెడ్డి హైదరాబాద్‌లోని మంత్రి నివాస సముదాయంలో రూ.2.50 లక్షల ఎల్ఓసీని బాదిత కుటుంబ సభ్యులకు అందజేశారు. గత కొంత కాలంగా హన్మి నాయక్ అనారోగ్యంతో బాదపడుతూ నిమ్స్ ఆసుప్పత్రిలో చికిత్స పొందుతుండగా ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో రూ.2.50లక్షలను మంజూరు చేశారు. ఎల్ఓసీ భాస్కర్ నాయక్ అందుకున్నారు. తన తండ్రిని ఆపదలో ఆదుకున్న మంద్రి నిరంజన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శశివర్ధన్ రెడ్డి, టీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు శ్రావణ్ కుమార్, డీసీఎమ్ఎస్ వైస్ చైర్మెన్ హర్యానాయక్, తిరుపతి, భాస్కర్‌లు ఉన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ

బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ కవిత

కోయిల్‌కొండ,అక్టోబరు 2 ప్రభాతవార్త: మండలంలోని కానుగుబండ తండా గ్రామ పంచాయతీలో మహిళలకు ఆదివారం గ్రామసర్పంచ్ కవిత బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన పండగ బతుకమ్మపండగ అని ఆమె అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ పండుగలు వెలుగులోకి వచ్చాయన్నారు. తెలంగాణ సంస

అంచెలంచెలుగా ఎదిగిన భూత్పూర్ విజయ్‌కుమార్

-డీఎంఓ నుంచి ఏడీగా పదోన్నతి

జైదు విజయ్‌కుమార్

భూత్పూర్,అక్టోబర్ 2,ప్రభాతవార్త: సామాన్య ఉద్యోగిగా ఆరోగ్యశాఖలో చేరిన భూత్పూర్‌కు చెందిన జైదు విజయ్‌కుమార్ తన విశిష్ట సేవలతో మహబూబ్‌నగర్ జిల్లా మలేరియా అధికారిగా పదోన్నతి పొందారు. డీఎంఓగా పదవి నిర్వహిస్తూ జిల్లాలో మూరుమూల ప్రాంతాల్ని సైతం వదలకుండా మలేరియా నివారణకు తన కృషి చేశారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అధికారులు,సిబ్బంధిన సమన్వయ పరిచి ఎప్పటికప్పుడు వారికి మార్గదర్శనం చేస్తూ జిల్లాలో ఉత్తమ మలేరియా అధికారిగా పలువురి ప్రశంసలు అందుకున్నారువిజయ్‌కుమార్. జిల్లాలోమలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా వంటి ప్రాణాంతక రోగాలు సామాన్యుల దరిచేరకుండా పటిష్టమైన చర్యలు చేపట్టారు. విజయ్‌కుమార్ సేవలను గుర్తించిన రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ ఈయనను రాష్ట్ర ఆరోగ్యశాఖ సహాయ సంచాలకులుగా నియమిస్తూ ఉత్తర్వు జారీ చేసింది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని ఆరోగ్యశాఖ ప్రధాన కార్యాలయంలో సహాయ సంచాలకులుగా విజయ్‌కుమార్‌కు పోస్టింగ్ ఇచ్చారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ప్రభుత్వం పదవీబాధ్యతలను అప్పగించినందున తాను సమర్థవంతంగా పనిచేసి న్యాయం చేస్తానని తెలిపారు.

గిరిజనులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం కెసిఆర్

కోయిల్‌కొండ,అక్టోబరు 2 ప్రభాతవార్త: గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు పెంచి చరిత్రలో సీఎం కెసిఆర్ నిలిచిపోయారని మండల టిఆర్ఎస్ పార్టీ ఎసీ సెల్ అధ్యక్షుడు వాసునాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన కోయిల్‌కొండలో స్వామి వివేకానంద చౌరస్తా ప్రాంతంలో కెసిఆర్, ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి చిత్రపటాలకు ఆయన క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి శశికళా భీంరెడ్డి, వైస్ ఎంపిపి పారుపల్లి కృష్ణయ్య, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బి. కృష్ణలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎస్టీసెల్ అధ్యక్షులు వాసునాయక్ మాట్లాడుతూ హైద్రాబాద్‌లో జరిగిన గిరిజన ఆత్మీయ సమ్మేళన సమావేశంలో సీఎం కెసిఆర్ గిరిజనులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం జరిగిందన్నారు. 10 శాతం రిజర్వేషన్లు జిఒ అమలు చేయడం ద్వారా ఎంతో మంది నిరుపేద, గిరిజన యువతీ, యువకులకు మేలు జరుగుతుందన్నారు. గిరిజన సమాజం పట్ల సానుభూతి చూపిన సీఎం కెసిఆర్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి గిరిజనులకు స్వపరిపాలన అందించిన మహనీయుడు కెసిఆర్ అన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షులు శ్రీధర్ కిశోర్, సర్పంచ్ ఓబ్యనాయక్, ఎంపిటిసి వశ్య నాయక్, మండల టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విజయవర్ధన్‌రెడ్డి, ఎంపిటిసి ఆంజనేయులు యాదవ్, వేముల నాయక్, నాయకులు గువ్వ కుర్మయ్య, ఆరె రమేష్ పాల్గొన్నారు.

సరస్వతి దేవి అవతారంలో అమ్మవారు

లింగాల,అక్టోబరు 2 ప్రభాతవార్త: దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో బాగంగా ఏడవ రోజు ఆదివారం సరస్వతి దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో లింగాలలోని మార్కెట్లో విద్యుత్ దీప కాంతులతో అందంగా అలంకరించిన మండపంలో కొలువు దీరిన దుర్గామాతకు ప్రతిరోజు భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ, నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకుంటున్నారు. మహిళలు బతుకమ్మలను ఏర్పాటు చేసి కోలాటం ఆడారు. ఆదివారం మూలనక్షత్రం ఉండడం చేత చదువుల తల్లి సరస్వతిదేవి పూజలో చిన్నారులు పాల్గొని పూజలు చేశారు. చిన్నారులచే అక్షరాభ్యాసం చేయించారు. మహిళలు అమ్మవారికి ఒడిబియ్యం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పూజారి రామాచార్యులు, సుదర్శన చార్యులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

చిన్నచింతకుంట,అక్టోబరు 2 ప్రభాతవార్త : మండల పరిధిలోని మద్దూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్ శకుంతలమ్మ శనివారం గుండెపోటుతో హఠాత్తుగా మృతి చెందారు. విషయాన్ని చిన్న చింతకుంట మద్దూరు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు టిపిసిసి కార్యదర్శి జి. మధుసూదన్‌రెడ్డి జిఎంఆర్ దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి వార్డు సభ్యులు శకుంతలమ్మ మృతికి సంతాపం తెలిపారు. మృతురాలు కుటుంబ సభ్యులకు మండల కో ఆప్షన్ సభ్యులు మహమూద్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్, చిన్నచింతకుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి జి. ప్రతాప్, మద్దూరు కాంగ్రెస్ నాయకులు దామోదర్, చిన్నచింతకుంట కాంగ్రెస్ నాయకులు గుండన్న, సోలోమోన్, అబ్రహాం తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కు వినతి

వనపర్తి టౌన్,అక్టోబర్ 2 ప్రభాతవార్త: వాల్మీకి బోయలకు ఎస్టీ రిజర్వేషన్ కల్పిస్తానని మాట తప్పిన కేసీఆర్ పై పోరాటానికి మద్దతు ఇవ్వాలని శనివారం రాత్రి కరీంనగర్ మహాశక్తి ఆలయంలో భవాని దీక్షలో ఉన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ని దక్షిణ భారత వాల్మీకి ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి నారాయణ ఆధ్వర్యంలో కలిసి మద్దతు ఇవ్వాలని కోరడం జరిగిందని వాల్మీకి ట్రస్ట్ ప్రదాన కార్యదర్శి నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికలకు ముందు వాల్మీకి బోయలను గిరిజనులలో(షెడ్యూల్ తెగలు) కలిపి రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చి రాష్ట్రంలోని వాల్మీకి బోయల ఓట్లతో రెండు సార్లు అధికారం పీఠం ఎక్కిన కేసీఆర్ నాడు ఇచ్చిన హామీని తుంగలో తొక్కి రాష్ట్రంలోని వాల్మీకి బోయలకు తీవ్ర అన్యాయం చేశాడని ఆయన మండిపడ్డారు. సీఎం కేసీఆర్ ను గద్దెదించే వరకు వాల్మీకి జాతి పోరాడుతుందని ఆ పోరాటంలో బీజేపీ పార్టీ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు,కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ని కలిసి వినతిపత్రం సమర్పించమని వారు తెలిపారు. ఈ సమావేశంలో వాల్మీకి సంఘ జాతీయ నాయకులు వెంకటరమణ, బీజేపీ వనపర్తి జిల్లా ఇన్చార్జ్ బోసుపల్లి ప్రతాప్, జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు, భూపాలపల్లి వాల్మీకి సంఘం నాయకులు గోపాల్,వనపర్తి గిరిజన మోర్చ నాయకులు కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

షర్మిల వల్లనే రాజన్న రాజ్యం సాధ్యం

కొత్తకోట,అక్టోబర్ 2 ప్రభాతవార్త: వైఎస్ షర్మిల అధికారంలోకి వస్తే రాజన్న రాజ్యం తీసుకువస్తుందని వైఎస్ ఆర్ తెలంగాణ పార్టీ నాయకులు వేముల ఆదిత్య రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఖగవార్త" తో ఆయన మాట్లాడుతూ వైఎస్ షర్మిల తెలంగాణ లో నిర్వహించి ప్రజా ప్రస్థాన పాదయాత్ర సందర్భంగా జిల్లాలో వైఎస్ షర్మిల అభిమానులు భారీగా పెరిగిపోయారని మళ్లీ వైఎస్ అభిమానులు షర్మిల వైపు మొగ్గుచూపుతున్నారని వచ్చే ఎన్నికల్లో షర్మిల సత్తాచాటి అధికారంలోకి రావడం ఖాయమని ఆయన అన్నారు. టీఆర్ఎస్ పాలనలో మొత్తం అవినీతి భూకబ్జా అహంకార ధరణి లో సాగుతుందని త్వరలో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలైన ఆరోగ్య శ్రీ, 108 సేవలు, ఇందిరమ్మ ఇల్లు,రుణమాఫి వంటి పథకాలు ప్రజలగుండెల్లో నిలిచాయని మళ్లీషర్మిల అధికారంలోకి వస్తు ప్రజా సంక్షేమపథకాలను వినియోగంలోకితీసుకురావడం తథ్యమని అన్నారు. రాబోయే రోజుల్లో గ్రామ గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి భారీఎత్తున వైఎస్ తెలంగాణ పార్టీకిఓటు బ్యాంకు పెంచుతామని ధీమా వ్యక్తం చేశారు.

పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో బతుకమ్మ వేడుకలు

మహబూబ్‌నగర్,అక్టోబర్2, ప్రభాతవార్త: బతుకమ్మ సంబరాలను ఆదివారం పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జిల్లా ఎస్పి ఆర్. వెంకటేశ్వర్లు అద్వర్యంలో పోలీసు కుటుంబ సభ్యులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పి ఆర్ వెంకటేశ్వర్లు దంపతులు పాల్గొని ఆతీతంగా బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. రంగురంగు పూలతో బతుకమ్మలను తయారు చేసిన మహిళలకు నగదు బహుమతులతో పాటు గా స్థాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి రాములు డిఎస్‌పిలు మహేష్,సిఐలు,ఎస్ఐలు,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వరల్డ్ కరాటే ఛాంపియన్ షిప్‌కి రాష్ట్ర స్థాయి ఎంపికలు

వనపర్తి టౌన్,అక్టోబర్2 ప్రభాతవార్త: 2023న జరగబోయే వరల్డ్ కరాటే ఛాంపియన్ షిప్ కి రాష్ట్ర స్థాయిలో ఎంపికలు. పట్టణంలోని బండారు నగర్ లోరిటైర్డ్ ఉద్యోగుల భవనంలో ఆదివారం నైసీ గోజూరియా కరాటే, కిక్ బాక్సింగ్ అకాడమి ఆధ్వర్యంలో 2023 జనవరిన ఢిల్లీలో జరగబోయే వరల్డ్ కప్ కరాటే ఛాంపియన్ షిప్ కు రాష్ట్ర స్థాయి ఎంపికలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ కరాటే మాస్టర్, స్పోర్ట్స్ మెడిసిన్ డా.బకేదేర్ చౌదరి, భరత్ కుమార్, శ్రీనివాసులు శెట్టి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా జరగబోయే పోటీల్లో ముందుగా రాష్ట్ర స్థాయి ఎంపికలు జరుగుతాయి అంతే కాకుండా క్రీడకారుల్లో ఉన్న నైపుణ్యాన్ని, వారి ధైర్య సహసాలను ప్రదర్శించి దేశ ఔన్నత్యాన్ని పెంచాలని కరాటే వలన అనారోగ్యం పాలు కాకుండా ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంటారని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. ఇట్టి ఎంపికలో అండర్-17 బాయ్స్ విభాగంలో 10 మంది క్రీడాకారులు అండర్ -19 బాయ్స్ అండ్ గర్ల్స్ విభాగంలో 3 బాలురులు, 2 బాలికలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన వారు భాగ్యనగర్‌లో నవంబర్ 6న జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. అనంతరం ఎంపిక విద్యార్థులను అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నైసీ గోజూరియా కరాటే, కిక్ బాక్సింగ్ అకాడమీ మాస్టర్ కరాటే శేఖర్, సీనియర్ స్టూడెంట్ క్రాంతి, వంశీ, శివకృష్ణ యాదవ్, చందు, అచల్, అభిలాష్, తదితర క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలో టాయిలెట్ల నిర్మాణం

వనపర్తి రూరల్,అక్టోబర్ 2 ప్రభాతవార్త: వనపర్తి మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామంలో యూనియన్ బ్యాంకు సోషల్ ఫౌండేషన్ ద్వారా ప్రాథమిక పాఠశాలలో టాయిలెట్స్ నిర్మాణం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్టిక్ లీడ్ మేనేజర్ అముపాల్ పాల్గొని ప్రారంభించారు. బ్యాంకు మేనేజర్ శేఖర్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ సాయి కుమార్, సర్పంచ్ కొండన్న, చైర్మెన్ శ్రీను, గ్రామస్తులు పాల్గొన్నారు.

సరస్వతిదేవీ అలంకరణలో వాసవీమాత

కల్వకుర్తి, అక్టోబర్2, ప్రభాతవార్త: దేవీ శరన్నవరాత్రోత్సవాలను కల్వకుర్తిలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో 7వ రోజు కన్నుల పండువగా నిర్వహించారు. భక్తులు అమ్మవారిని సర స్వతి దేవీగా ఎలకుర్తి సాయిలక్ష్మీ నర్సింహ్ములు స్వామి కుటుంబ సభ్యులు గీత అరవింద్, గాయత్రి, ప్రజ్ఞ, చందన, ప్రవీణ్, స్వామి శరణ్, నవదీప్, వీరబొమ్ము సరస్వతి స్వామి కుటుంబ సభ్యులు, సాయి శంకర్,ఆశాజ్యోతిలుఅలంకరింపజేసి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంను ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనం తరం ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ వాసవీమాత అనుగ్రహానికి ప్రతి ఒక్కరు పాత్రులు కావాలని ఆయన పేర్కొన్నారు. అచల లోక పావనిగా వాసవీమాత భక్తులకు అనుగ్రహాన్ని ప్రసాదించునని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా ఉదయం సుప్రభాత సేవ, సరస్వతిదేవీకి పరివార దేవతలకు అఖండ దీపారాధన, దంపతులచేత ప్రత్యేక కుంకుమార్చన కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. వేద పండి తులచే వేద పారాయణము మరియు బాలభోగము, శ్రీ గీతా ప్రచార సమితి కల్వకుర్తి వారిచే శ్రీమత్ భగవద్గీత రెండు అధ్యా యములు, విష్ణు సహస్రనామము, లలిత సహస్ర నామములు, హనుమాన్ చాలీసా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గీత ప్రచార సమితి కల్వకుర్తి బృందం ఆధ్వర్యంలో భగవద్గీత,విష్ణు సహస్రనామపారాయణాలు చేపట్టారు. గురు రాఘవేంద్ర నాదస్వరం బృందం వాసవి దేవాలయం వారిచే నాదస్వర విన్యాసం, వారు చేసిన విన్యాసాలు ఎంతగానో అలరించాయి. ప్రదోష పూజలు, మంగళ హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణల కార్య క్రమాలను భక్తులకు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనం తరం భక్తులకు ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంలను ఆలయ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు,ఉత్సవ కమిటీ సభ్యులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి మెమోంటోలను బహుకరించారు. సాయంత్రం మహిళలచే దాండియా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జూలూరి రమేష్‌బాబు గాంధీ జయంతిని పురస్కరించుకొని పారిశుధ్య కార్మికులకు చీరలను అందించారు. అమ్మవారికి విశేషమైన రోజు కావడంతో మహిళలు సామూహికంగా అమ్మవారికి వడిబియ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. సరస్వతి మాత అలంకరణ మరియు మూల నక్షత్రం ఉన్నందున భక్తులు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి,కౌన్సిలరు సౌజన్య జనార్ధన్‌రెడ్డి, ఉత్సవ కమిటీ అధ్యక్షులు కంది ప్రవీణ్, ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శులు నారాయణ రాజు, దుగ్గి వెంకటేష్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్, కోశాధికారి శివ్వ జగదీశ్వర్, అదనపు కార్యదర్శి

అమ్మవారిని దర్శించుకుంటున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం. పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి

చిగుళ్లపల్లి శ్రీధర్, గోపాల్, వాస శేఖర్, మిల్లర్లు సభ్యులు మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం, అవోపా మరియు ఆర్యవైశ్య, యువజన సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం, వాసవీక్లబ్ మరియు వాసవి వనితాక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

కల్వకుర్తి వాసవీక్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో: కల్వకుర్తి వాసవీక్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఆలయ ఫౌండర్ ట్రస్టీ, వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ కార్యదర్శి జూలూరి రమేష్‌బాబు,స్థానికఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌చే కలిసి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గాంధీ అహింస, శాంతి మార్గంలో అందరు నడవాలని, వాళ్ల ఆశయాలను ప్రతి ఒక్కరు సాధించాలన్నారు. వాసవి, వనితా,క్లాస్మెంట్ క్లబ్ సభ్యులు తదితరులు ఉన్నారు.

ఘనంగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలు

కల్వకుర్తి, అక్టోబర్2, ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు గాంధీజీ అడుగుజాడల్లో నడవాలని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అన్నారు. శుక్రవారం 153వ గాంధీజయంతి సందర్భంగా పాత, కొత్త మున్సిపాలిటి కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాత మున్సిపాలిటి కార్యాలయంలో గాంధీజీ విగ్రహానికి, కొత్త మున్సిపాలిటిలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం మాట్లాడుతూ అహింస మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహాత్ముడు గాంధీజీ అని గుర్తు చేశారు. ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, కౌన్సిలర్లు బాలునాయక్, గోరటి శ్రీనివాస్,ఏజాస్,సైదులుగౌడ్, బోజిరెడ్డి, మనోహర్‌రెడ్డి, రాఘవేందర్‌గౌడ్, నూనె శ్రీనివాస్, కిశోర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మాధవరెడ్డి, నర్సింహ్మ, వెంకటేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు. మహాత్ముని బాటలో నడుద్దాం...జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఆదివారం లయన్స్‌క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో మహాత్మునికి ఘన నివాళులర్పించారు. క్లబ్ అధ్యక్షులు లయన్ కలిమిచెర్ల రమేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని బొక్కలకుంట రోడ్డు, బస్టాండ్ ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ గాంధీ చూపిన మార్గంలో నడుద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కోశాధికారి దుగ్గి వెంకటేష్, పీఆర్ఓ చిగుళ్లపల్లి శ్రీధర్, ఆర్గనైజింగ్ సెక్రటరి మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, సభ్యులు శ్రీనివాస్, గుబ్బ కిషన్, పోల హరి, గోవిందు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

మార్చాల గ్రామంలో: మార్చాల గ్రామంలోని ప్రగతి యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, సింగిల్‌విండో డైరెక్టర్ దేశం పుల్లారెడ్డి, కల్వకుర్తి మార్కెట్ కమిటీ నిజామొద్దిన్‌లు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ జాగృతి నాగర్‌కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని కూరగాయల మార్కెట్ రోడ్డులోని మహాత్మాగాంధీ విగ్రహానికి మిర్యాల పావని పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం కన్వీనర్‌దారమోనిగణేష్, టీఆర్ఎస్వీ మండల ఉపాధ్యక్షులు గణేష్, తెలంగాణ జాగృతి నాయకులు పవన్, మల్లేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో: సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి మనకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాన్ని అందించిన జాతిపిత మహాత్మాగాంధీ అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్‌రెడ్డి అన్నారు. మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని కల్వకుర్తి పట్టణంలోని కూరగాయల మార్కెట్‌లో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

వెల్దండ, అక్టోబర్2, ప్రభాతవార్త: జాతిపిత గాంధీజి అందరికి ఆదర్శ ప్రాయుడని, ఆయన ఆశయాలను కొనసాగించాలని వెల్దండ మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి,నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు అన్నారు. భారత స్వాతంత్ర్య సమరయోధుడు, జాతిపిత మహాత్మాగాంధీ 153వ జయంతి వేడుకలను వెల్దండ మండల ఆర్యవైశ్య, వాసవీక్లబ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వెల్దండ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గాంధీజీ చిత్రపటానికి, జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలోని గాంధీజీ విగ్రహానికి ఎస్ఐ నర్సింహ్ములు, యెన్నం భూపతిరెడ్డి,బచ్చు రామకృష్ణలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు మాట్లాడుతూ హింసకు తావు లేకుండా భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన ఘనత మహాత్మాగాంధీజికే దక్కిందని వారు పేర్కొన్నారు. బాపూజీ కలలు కన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. అదే విధంగా వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో గాంధీజి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్దండమండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్ గాంధీజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెద్దాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ గోరటి శ్రీనివాసులు, ఎంపీటీసీ చక్రవర్తి గౌడ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన గాంధీజయంతి వేడుకలకు ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరైగాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో గాంధీజి జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ పాట మండల అధ్యక్షులు యెన్నం విజయేందర్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, ఎంపీటీసీ చలిచిమల జ్యోతి నిరంజన్, వాసవీక్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ పూరి రమేష్, ఉప సర్పంచ్ నిరంజన్, నాయకులు వై.శ్రీనివాస్‌రెడ్డి, యెన్నం కృష్ణారెడ్డి, తాటికొండ కృష్ణారెడ్డి, అలీ, వెంకటయ్య, వెంకటేష్ ముదిరాజ్, శ్రీను, కొండల్, జంగిలి యాదగిరి, రంగ య్య, దేవేందర్, గజిని శ్రీను, శేఖర్, మాసుల బాలరాజు, ఈశ్వం య్య, శంకర్, గోవర్ధన్‌సింగ్, అంగన్‌వాడీ టీచర్ మాసమ్మ ఉన్నారు.

శ్రీరంగాపురం,అక్టోబర్ 2 ప్రభాతవార్త: మహాత్మ గాందీ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మమాత్మ గాంధీ 153వ జయంతి సందర్భంగా మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఆయా స్థానిక గ్రామ పంచాయితీల ఆవరణలోని బాపూజీ విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఎంపీపీ ఆర్.గాయిత్రి పృధ్వీరాజ్ మాట్లాడుతూ భారత జాతిపిత మహాత్మగాందీ స్వాతంత్ర్య సమరయోధుడుగా, అహింసావాదిగా, యావత్ భారతాన్ని ప్రభావితం చేసిన వ్యక్తిత్వం కలిగిన వారు గాంధీ అని కొనియాడారు. గాందీ సిద్ధాంతాలు, నినాదాలను మరోసారి గుర్తు చేశారు. ఆయా గ్రామాలలో సర్పంచ్‌లు మాట్లాడుతూ గాంధీ అడుగుజాడల్లో నేటి యువత నడవాలని, అహింసా మర్గంలోనే స్వాతంత్ర్యాన్ని తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి మహాత్మగాంధీ అని కొనియాడారు. కార్యక్రమంలో ఆయా గ్రామల సర్పంచులుశ్రీరంగాపురం బి.వినిలరాణి కురుమయ్య, కంబలాపురం మంజుల రాజవర్ధన్‌రెడ్డి, జానంపేటవెంకటేశ్వర్‌రెడ్డి, తాటి పాముల సత్యం యాదవ్, నాగరాల నిర్మలరాధకృష్ణ, నాగసానిపల్లి ఆంజనేయులు, షేర్‌పల్లి సునిత రాజశేఖర్, వెంకటాపురం నాగన్న, స్థానిక ఉపసర్పంచ్ చీరలశివసాగర్, ఎంపీటీసీ ఎల్లస్వామి, ఎంపీఓ రాజు, పంచాయితీ కార్యదర్శినందకిషోర్, వార్డు సభ్యులు, తెరాస మండల అధ్యక్షుడు ఆర్.వెంకటస్వామి, గ్రామ అధ్యక్షుడు మహేష్ గౌడ్, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్